# హరితహారం దేశానికే ఆదర్శం

- రాష్ట్రంలో పెరిగిన పచ్చదనం
- కళ కళ లాడుతున్న పల్లెలు, పట్టణాలు
- పర్యావరణ సమతుల్యత దిశగా తెలంగాణ
- కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి
- నియోజకవర్గంలో ఘనంగా హరితోత్సవం



హరితోత్సవంలో భాగంగా హకీంపేటలో మొక్కనాటుతున్న మంత్రి మల్లారెడ్డి, చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు

మేడ్చల్‌జోన్‌బృందం, జూన్ 19: హరితహారం దేశానికే ఆదర్శం అని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో రాష్ట్రంలో పచ్చదనం గణనీయంగా పెరిగిందన్నారు.దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన హరితోత్సవ కార్యక్రమం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగింది.తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని హకీంపేట-సింగాయిపల్లి, పీర్జాదిగూడలో జరిగిన కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహిస్తున్న హరితహారంలో నాటిన మొక్కలు నేడు వృక్షాలు మారి, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతున్నాయన్నారు. పల్లెలు, పట్టణాలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయన్నారు.హరితహారం కార్యక్రమానికి జాతీయ స్థాయి గుర్తింపు లభించిందన్నారు. ప్రతి ఒక్కరూ హరితహారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నాటిన మొక్క బతికేందుకు కృషి చేయాలని ఆయన కోరాఉ.కార్యక్రమంలో వైస్ చైర్మన్ వాణివీరారెడ్డి, కమిషనర్ జేతూరామ్‌నాయక్, కౌన్సిలర్లు పాండు, రాజ్‌కుమార్‌యాదవ్, సురేశ్, నర్సింగ్‌రావు, హరిబాబు, నర్సింగ్‌రావుగౌడ్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, బీఆర్‌ఎస్‌నేతలు, పాల్గొన్నారు. తూంకుంట మున్సిపాలిటీ దేవరయాంజాల్ పరిధిలోని ఐఎంఎఫ్‌ఎల్ మేడ్చల్-1 డిపోలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ ముప్పల్ కాశీనాథ్, హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడుఎల్లయ్య, వోఎస్‌డీ మురళీధర్, ఎస్‌ఐ ఆజీమ్, స్టోర్ అధికారులు శేఖర్‌రెడ్డి, ధీరజ్, సరిత, సిబ్బంది పాల్గొన్నారు.



మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో మొక్కనాటుతున్న ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి

- మేడ్చల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ దీపికానర్సింహారెడ్డి ఆధ్వర్యంలో కేఎల్‌ఆర్ వెంచర్, కిష్టాపూర్‌లో మొక్కలు నాటారు. వైస్ చైర్మన్ రమేశ్, కమిషనర్ టీఎస్‌వీఎన్ త్రిల్లేశ్వర్‌రావు, కౌన్సిలర్, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్ పర్సన్‌లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి 10వ వార్డులోని భగవతి లే అవుట్‌లో మొక్కలు నాటారు. వైస్ చైర్మన్ ప్రభాకర్, కమిషనర్ రాములు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులుసిబ్బంది తదితరు లు పాల్గొన్నారు. మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో జడ్పీటీసీ శైలజా విజయనందా రెడ్డి,సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయనంద రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం ఇంటింటికీ 5 మొక్కలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఎంపీటీసీ ప్రకాశ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.పూడూర్, రాజబొల్లారం గ్రామాల్లో ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డిపాల్గొన్నారు. పూడూరులో నిర్వహిం చిన ర్యాలీలో పాల్గొని, విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. సర్పంచ్ బాబుయాదవ్ పాల్గొ న్నారు.
- ఉమ్మడి శామీర్‌పేట మండలంలో మూడుచింతలపల్లి, కేశ్వాపూర్, లక్ష్మాపూర్, జగ్గంగూడ, లాల్‌గడిమలక్‌పేట, ఆలియాబాద్, శామీర్‌పేట, మజీద్‌పూర్ తదితర గ్రామాల్లో మొక్కలు నాటారు.
- నాగారం మున్సిపాలిటీ రాంపల్లి శిల్పానగర్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ కుం దన్‌పల్లి కేఎస్‌ఆర్‌టౌన్ షిప్, గౌరిప్రియ కాలనీల్లో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్లు చంద్రారెడ్డి, వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, కమిషనర్లు వాణిరెడ్డి, స్వామి, వైస్ చైర్మన్లు మల్లేశ్ యాదవ్, నరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు , కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.
- కీసర మండలంలో సర్పంచ్‌లు మాధురి వెంకటేశ్, గోపాల్‌రెడ్డి, ఆండాలుమల్లేశ్, మహేం దర్‌రెడ్డి, రాజుము దిరాజ్, పెంటయ్య, కవితజైహింద్ రెడ్డి, విమలనాగరా జు, సత్తమ్మ, ఆయా గ్రామాల కార్యద ర్శులు, అధికారు లు తదితరులు పాల్గొన్నారు.
- ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని వేమననగర్ విజ్ఞాన్ మహిళా కళాశాల విద్యార్థినులతో కలిసి చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ మొక్కలు నాటారు. పోచారం మున్సిపాలిటీ 5వ వార్డులోని లక్ష్మినగర్‌లోని పార్కు స్థలంలో చైర్మన్ కొండల్‌రెడ్డి కౌన్సిలర్లు, స్థానిక ప్రజలతో కలిసి మొక్కలు నాటారు.



పోచారం మున్సిపాలిటీ 5వ వార్డులో మొక్కనాటుతున్న చైర్మన్ కొండల్‌రెడ్డి



ఘట్‌కేసర్ పరిధి వేమననగర్‌లో కళాశాల విద్యార్థినులతో కలిసి మొక్కనాటుతున్న చైర్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్

- జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కమిషనర్ రామలింగం, కార్పొరేటర్లు రాజ్‌కుమార్, శ్రీవాణి, శ్రీకాంత్, కోఆప్షన్‌సభ్యురాలు శోభారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధి హేమానగర్ పార్కులో మేయర్ బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. డిప్యూటీ మేయర్ లక్ష్మిరవిగౌడ్, స్థానిక కార్పొరేటర్లు చందర్‌గౌడ్, పద్మారెడ్డి, హేమలతాజంగారెడ్డి, సుమన్‌నాయక్, మహేశ్వరి,శ్రీవిధ్య చక్రపాణిగౌడ్, నాయకులు మున్సిపల్ మేనేజర్ మంజులత, డీఈఈలు శారద, శ్రీలత, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ జాన్‌పాల్‌రెడ్డి, కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.
- ఘట్‌కేసర్ మండల పరిధి మర్రిపల్లిగూడలో ఎంపీడీవో అరుణ ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని ఖాళీ స్థలంలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మంగమ్మ, వార్డు సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.



కీసరలోని పెద్దమ్మ ఆలయం వద్ద మొక్కనాటుతున్న రాష్ట్ర ఫిషరిస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్



మేడ్చల్‌లో హరితోత్సవంలో పాల్గొన్న చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహా రెడ్డి, కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు, కౌన్సిలర్లు



హేమానగర్ పార్కులో మొక్కనాటి నీరు పోస్తున్న మేయర్ సామల బుచ్చిరెడ్డి



మర్రిపల్లిగూడలో మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో అరుణ, సర్పంచ్ మంగమ్మ



మొక్కలు నాటుతున్న మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్



కీసరలో మొక్కనాటి నీరుపోస్తున్న సర్పంచ్ మాధురి వెంకటేశ్



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని 10వ వార్డులో మొక్కనాటి నీరు పోస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి



నాగారం మున్సిపాలిటీ రాంపల్లి శిల్ప నగర్‌లో మొక్కనాటి నీరు పోస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి, కమిషనర్ వాణిరెడ్డి



మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ శైలజా విజయానందారెడ్డి



ఐఎంఎఫ్‌ఎల్ మేడ్చల్ - 1 డిపోలో హరితోత్సవంలో మొక్కనాటి నీరు పోస్తున్న రాష్ట్ర బేవరేజ్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నాగేశ్



దమ్మాయిగూడ పరిధి కుందన్‌పల్లిలో మొక్కనాటుతున్న చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత